# బంగారుబాట

# స్ఫూర్తి ప్రధాతలు

## డా॥ బి.వి. పట్టాభిరామ్ Ph.D.

ఎమెస్కో

స్ఫూర్తి ప్రధాతలు

డా॥బి.వి. పట్టాభిరామ్ Ph.D
ప్రశాంతి కౌన్సిలింగ్ & HRD సెంటర్,
E1 సామ్రాట్ కాంప్లెక్సు, సెక్రటేరియట్ రోడ్,
హైదరాబాదు - 500 004,
Phones: 040-2339 6090/2323 3232
e-mail: bvpattabhiram@hotmail.com
www.pattabhiram.com

ప్రథమ ముద్రణ
నవంబర్, 2002

మూల్యము : రూ. **35-00**

ముద్రణ:
వాసు ఆఫ్‌సెట్ ప్రింటర్స్
విజయవాడ - 3

కూర్పు :
పల్లవి గ్రాఫిక్స్
కాకినాడ. ఫోన్: 0884-2361158

ప్రచురణ
**ఎమెస్కో బుక్స్**
1-2-7, బానూకాలనీ,
గగన్‌మహల్ రోడ్, దోమలగూడ
హైదరాబాద్ - 500 029, తెలంగాణ
ఫోన్ & ఫ్యాక్స్ : 040-23264028
www.emescobooks.com
e-mail: emescobooks@yahoo.com

# నామాట

ఏ మహనీయుడి చరిత్ర చదివినా, వారి బాల్యంలో ఇంట్లో పెద్దలు కథలు చెప్పేవారనీ, మానవతా విలువలు బోధించేవారనీ, మహాత్ముల చరిత్రలు చెప్పి, ప్రేరణ కల్గించేవారనీ ఉంటుంది. ఇప్పుడు కాలం మారింది. కథలు చెప్పేవారు కంచికి చేరారు. తల్లిదండ్రులిద్దరు ఉద్యోగాలు, వ్యాపారాలు లేదా ఇతర వ్యవహారాల్లో పడిపోయారు. సమష్టి కుటుంబాలు సన్నబడిపోయాయి. మరి నేటి బాల బాలికలకు కథలు చెప్పేదెవరు అంటే 'టెలివిజన్' అనే సమాధానం వస్తుంది. మనముందు తరానికి సంబంధించిన మహనీయుల గురించి, వారు అనుసరించిన బాటల గురించి చెప్పేదెవరు? పిల్లలకు అటువంటి వారి గురించి ఒకటిరెండు పాఠాలు పెట్టినా, మళ్ళీ మరొకరు వచ్చి ఆ పాఠాలు తీసేయడం జరుగుతుంది. అందుకే నేటి బాలబాలికలకు ఇటువంటి పుస్తకాల అవసరం ఉందనిపించి ఈ రచనలు చేసాను. వీటికి ప్రేరణ కల్గించినవారిద్దరు; మా నాన్నగారు భావరాజు సత్యన్నారాయణగారు. ఆయన చార్టర్డు ఇంజనీరుగా ఉండేవారు. 93 ఏళ్ళు జీవించారు. రెండవవ్యక్తి ప్రముఖ పాత్రికేయులు శ్రీ పొత్తూరి వెంకటేశ్వర్రావు గారు. ఆయన ఆంధ్రప్రభ వార పత్రికలో ఈ వ్యాసాలు రాయించారు. దాదాపు మూడేళ్ళపాటు 'బాలలకు బంగారుబాట' శీర్షికతో వీటిల్లో కొన్ని వ్యాసాలు ప్రచురించారు. వారికి, పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు.

ఆంధ్రప్రభలో ఈ జీవితగాథలు ప్రచురితమవుతున్న సమయంలోనే వేలాది పాఠకులు రాసిన లేఖలు నాలో ఎంతో ప్రేరణ కల్గించాయి. కొన్ని జిల్లాల్లో హెడ్మాస్టర్లు పిల్లలచేత పాఠశాల అసెంబ్లీలో ప్రతి సోమవారం చదివిస్తున్నట్లు. శనివారం దానికి సంబంధించిన మౌఖిక పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపినపుడు నాకెంతో ఆనందం కల్గింది. అలాగే కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు తమ తెలుగు పాఠాల్లో 7,9వ తరగతుల్లో నా వ్యాసాలు ప్రచురించినపుడు నాకు పరమానందం కలిగింది.

ఈ సీరిస్‌లో ప్రస్తుతం ఆరు పుస్తకాలు మీకోసం సిద్ధంగా ఉన్నాయి. అవి 1.స్ఫూర్తి ప్రదాతలు, 2. జాతిరత్నాలు, 3. కళాకారులు, 4. సంఘసేవకులు, 5. సాహిత్యవేత్తలు, 6. శాస్త్రవేత్తలు. ఇవి పిల్లలకే కాక పెద్దలకు కూడా స్ఫూర్తి కలిగిస్తాయన్న విశ్వాసం నాకుంది. అందుకే ఇవి చదవండి, చదివించండి. బాలబాలికలకు బహుమతిగా అందించండి. వారిలో ప్రేరణ కలిగించండి.

ఈ పుస్తకంలో చక్కని చిత్రాలు గీసిన మా అన్నయ్య శ్రీ బి.వి.సత్యమూర్తికి, ప్రముఖుల చరిత్ర పుస్తకాలు సంపాదించిపెట్టిన హితులు ఉన్నారు వారందరికీ నమస్కృతులు.

## ఇందులో...


1. స్వామి వివేకానంద . . . . . . . . . . . . . . 5
2. డా॥కె.ఎల్.రావు . . . . . . . . . . . . . . . . 8
3. స్వామి దయానంద సరస్వతి . . . . . . . . . 11
4. జిడ్డు కృష్ణమూర్తి . . . . . . . . . . . . . . . 14
5. గురు నానక్ . . . . . . . . . . . . . . . . . 17
6. సర్ విశ్వేశ్వరాయ . . . . . . . . . . . . . . 20
7. శొంఠి వెంకట రామమూర్తి . . . . . . . . . 23
8. రామకృష్ణ పరమహంస . . . . . . . . . . . 26
9. టెన్సింగ్ నార్కే . . . . . . . . . . . . . . . 29
10. కాటన్ దొర . . . . . . . . . . . . . . . . . 33
11. సుబ్రహ్మణ్య భారతి . . . . . . . . . . . . . 36
12. మార్టిన్ లూథర్ కింగ్ . . . . . . . . . . . 39
13. చర్చిల్ . . . . . . . . . . . . . . . . . . . 42
14. అయ్యదేవర కాళేశ్వరరావు . . . . . . . . 45
15. గణేశ్ శంకర్ విద్యార్థి . . . . . . . . . . 48
16. జాన్ ఎఫ్ కెన్నెడి . . . . . . . . . . . . . 51
17. జార్జి వాషింగ్‌టన్ . . . . . . . . . . . . . 54
18. పొట్టి శ్రీరాములు . . . . . . . . . . . . . 57
19. అంబేద్కర్ . . . . . . . . . . . . . . . . . 60
20. చిత్తరంజన్ దాస్ . . . . . . . . . . . . . 63
21. లాలా లజపతిరాయ్ . . . . . . . . . . . . 66
22. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ . . . . . . . . 69
23. ఎన్టీరామారావు . . . . . . . . . . . . . . 72
24. క్రిస్టఫర్ కొలంబస్ . . . . . . . . . . . . 74
25. బెంజమిన్ ఫ్రాంక్లిన్ . . . . . . . . . . . 77
26. ఆల్ఫ్రెడ్ నోబుల్ . . . . . . . . . . . . . 80
27. బూర్గుల రామకృష్ణారావు . . . . . . . . . 83
28. టంగుటూరి ప్రకాశం పంతులు . . . . . . . 86

# జ్ఞాపక శక్తి



**స్వామి వివేకానంద**

**(1863-1901)**

**బెంగాల్ రాష్ట్రంలో జన్మించిన వివేకానందుడు తీవ్రమైన ఆధ్యాత్మిక జిజ్ఞాసతో భగవత్ సాక్షాత్కారం కోసం అన్వేషణ చేస్తూ రామకృష్ణ పరమహంస శిష్యుడై సఫలీకృతుడయ్యాడు. ఎన్నో మత గ్రంథాలను, వైజ్ఞానిక గ్రంథాలను అధ్యయనం చేసిన మహా పండితుడు. వక్త. అతని జ్ఞాపకశక్తి, ధారణాశక్తి అమోఘం, అనన్యసామాన్యం.**

స్వామి వివేకానంద హిందూ మతం లోని ధర్మాన్ని విశిష్టతను, ఔన్నత్యాన్ని పాశ్చాత్యులకు తెలియజేసి, భారతీయులకు గౌరవప్రతిష్ఠలు తెచ్చిన మహావ్యక్తి. వివేకానందుడికున్న అనేక మంచి లక్షణాల్లో జ్ఞాపకశక్తి అతి ముఖ్యమైది. అది ఆయన ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఎంతగానో ఉపయోగపడింది.

వివేకానందుడి అసలు పేరు నరేంద్రనాథ్. విశ్వనాథ్ దత్తా, భువనేశ్వరి దంపతులకు 1863వ సంవత్సరం జనవరి 12న నరేంద్రుడు జన్మించాడు. విశ్వనాథ్ దత్తా పరమ దయాశీలి. న్యాయవాద వృత్తిలో తాను సంపాదించినదంతా, దయాగుణంతో పేదలకు పంచి పెట్టేవాడు. పేదవారికి న్యాయం చేకూర్చడానికి తన వృత్తి ద్వారా ఎంతో కృషి చేసేవాడు. ఆయన భార్య భువనేశ్వరి మహాభక్తురాలు. రామాయణ, భారత, భాగవత గ్రంథాలను కంఠస్థం చేసింది. ఆమె ప్రతి సాయంత్రం పిల్లలను కూర్చోబెట్టి పురాణాలను వల్లించేది. నరేంద్రుడికి జ్ఞాపకశక్తి అభివృద్ధి చెందడానికి ముఖ్య కారణం తల్లి శిక్షణే. పురాణాల్లో ఏ శ్లోకం చెప్పమన్నా ఆమె తడుము కోకుండా గడడగా అప్పచెప్పేది. నరేంద్రుడు ఆ గుణాన్ని బాగా వంట బట్టించుకున్నాడు.

పండిట్ ఈశ్వరచంద్ర విద్యాసాగర్ యాజమాన్యంలో నిర్వహించ బడుతున్న పాఠశాలలో చేరిన నరేంద్రుడు, తోటి విద్యార్థులు అ,ఆలు



దిద్దుకుంటూ ఉన్నప్పుడే రాయటం, చదవటం నేర్చుకున్నాడు. మిగతావారు రాయటం నేర్చుకునేసరికి అతను సంస్కృత వ్యాకరణ గ్రంథాలన్నీ కంఠస్తం చేసేవాడు. ఒకసారి చదివిన దానిని మర్చిపోవటం అనేది నరేంద్రుడి జీవితంలో ఎప్పుడూ జరగలేదు. ఏకసంథాగ్రాహి అనిపించుకొన్నాడు.

ఒకసారి పాఠశాలలో ఉపాధ్యాయుడు పాఠం చెబుతూండగా పిల్లలు అది వినకుండా ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూ అల్లరి చేస్తున్నారు. నరేంద్రుడు కూడా వారితో ఛలోక్తులు ఆడుతూ, మరొక వంక ఉపాధ్యాయుడు చెప్పిన పాఠం వింటున్నాడు. దాంతో ఉపాధ్యాయుడికి కోపం వచ్చి నేనేం చెపుతున్నానో అసలు మీరెవరైనా వింటున్నారా? ఏదీ ఒక్కక్కరే లేచి చెప్పండి అని గద్దించి అడిగాడు. పిల్లలందరూ బిక్కమొహం వేసుకుని నీళ్ళు నములుతూ కూర్చుండిపోయారు. అయితే నరేంద్రుడు వెంటనే లేచి పాఠం అంతా గడగడా అప్పగించేశాడు.

నరేంద్రుడికి పదహారు ఏళ్ళు వచ్చేసరికి ఇంటర్ పాసై భారత, పాశ్చాత్య చరిత్రలను కరతలామలకం చేసుకున్నాడు. కాలేజీలో చదువుతున్నప్పుడు అతనిలోని విజ్ఞానాన్ని చూసి లెక్చరర్లందరూ అబ్బురపడేవారు. కాలేజీ ప్రిన్సిపాలు తాను అంతటి ప్రతిభావ్యుత్పత్తులున్న కుర్రవాణ్ణి ఏ దేశంలోనూ చూడలేదని, అతను చాలా గొప్పవాడవుతాడని ఆ రోజుల్లోనే జోస్యం చెప్పాడు. తన కళాశాల సిలబస్‌తో సంబంధంలేని పెక్కు విషయాలలో నరేంద్రుడు పాండిత్యం సంపాదించాడు. గాత్ర, వాద్య సంగీతాలలో కూడా ప్రావీణ్యం సంపాదించి, సంగీతం గురించి ఒక చక్కని పరిశోధనా గ్రంథం కూడా రాశాడు.

తనలో అంతటి జ్ఞానసంపద ఉన్నా ఈశ్వర సాక్షాత్కారం చేసుకునేంతవరకు తనకు మనశ్శాంతి లభించదని మధన పడుతుండేవాడు. కనపడిన ప్రతీ మహనీయుణ్ణీ కలిసి భగవంతుణ్ణి సాక్షాత్కారింప చేసుకోవడానికి మార్గాలను తెలుపమని కోరేవాడు.

అదే జిజ్ఞాసతో ఎందరో మహానుభావులనుకునే వారిని కలిసి ఆశాభంగం పొంది, చివరకు శ్రీ రామకృష్ణ పరమహంసను కలవటం, ఆయన నరేంద్రుడిని శిష్యుడిగా స్వీకరించటం, వివేకానందుడిగా మారి, ఆధ్యాత్మిక జీవితానికి అంకితమైపోయి, అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో వేదాంతసారాన్ని తన సమ్మోహన ప్రసంగాలతో బోధించి అక్కడి ప్రజల్ని మంత్రముగ్ధుల్ని చేసి భారతీయ కీర్తి పతకాన్ని వినువీధులలో ఎగురవేయటం అందరికీ తెలిసినదే.

ఒకసారి ఒక మతానికి చెందిన ప్రచారకుడు వివేకానందుడితో వాదనకు దిగి ఒక హిందూ పురాణపురుషుడు చేసిన పొరపాటును ఎత్తి చూపుతూ విమర్శించినపుడు వివేకానందుడు నొవ్వక, అతని మతంలోని ఒక మహాత్ముడు చేసిన అటువంటి పొరపాటునే గుర్తు చేసి, ఇతర మతాలను విమర్శించడమే పనిగా పెట్టుకోవటం తప్పు అని ఘాటుగా మందలించాడు. ఇక్కడ విచిత్రమేమంటే, ఆ మత ప్రచారకుడికి తన మతంలోని ఒక మహాత్ముడు కూడా అటువంటి పొరపాటు చేశాడనే విషయం తెలియదు తరువాత గ్రంథాలు తిరగేసి, సిగ్గుపడ్డాడు.

వివేకానందుడి జ్ఞాపకశక్తి విషయంలో అత్యంత ఆశ్చర్యం కలిగించేది, ఆయన 38వ సంవత్సరంలో జరిగింది. విజ్ఞాన సర్వస్వమైన ఎన్‌సైక్లో పీడియా బ్రిటానికా కొత్త ముద్రణ అప్పుడే వచ్చింది. అది 25 సంపుటాల అపూర్వ గ్రంథం. ప్రతి సంపుటం ఒక విజ్ఞాన గని, అనేక వందల పేజీలతో ఎన్నో విజ్ఞాన విషయాలుంటాయి. వాటిలో వివేకానందుడు పది సంపుటాలను చదివారు. ఒకసారి ఆయన శిష్యుడు ఆ గ్రంథం గురించి మాట్లాడుతూ స్వామీ? మన జీవిత కాలమంతా వినియోగించినా ఈ సంపుటాలను చదివి గుర్తుపెట్టుకోవటం కష్టం కదా అన్నారు. దానిని స్వామి ఖండిస్తూ నేను చదివిన పది సంపుటాలలో ఏ పేజీనైనా తీసి, ఏ విషయం గురించి అయినా సరే ప్రశ్నించు" అన్నారు. శిష్యుడు ఏ విషయం గురించి ప్రశ్నించినా, స్వామి సునాయాసంగా జవాబు ఇచ్చారు. జవాబు ఇవ్వటమే కాదు అందులో వాక్యాలు ఎలా ఉన్నాయో అక్షరాలా అవే వాక్యాలను అప్పగించారు.

*బాలలూ మీరు కూడా వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని, మీ జ్ఞాపకశక్తిని అధికం చేసుకోవచ్చు. మీరు చదివే ప్రతీదీ ఏకాగ్రతతో ఆసక్తితో చదివి 'ఫోటోగ్రాఫిక్ మెమరీ' అలవర్చుకుంటారు కదూ!*



# మనోనిబ్బరం



**డా॥కె.ఎల్.రావు**

**(1902-1986)**

**నాగార్జునసాగర్ డామ్‌తో పాటు భారతదేశంలో అనేక డామ్‌ల నిర్మాణంలో ముఖ్యపాత్ర వహించిన డాక్టర్ కె.ఎల్.రావు కృష్ణాజిల్లా కంకిపాడులో జన్మించారు. ఇంజనీరుగా ఎన్నో అద్భుతాలు చేసి, నెహ్రూకోరిక మేరకు రాజకీయ ప్రవేశం చేసి కేంద్ర జల విద్యుత్ శాఖా మంత్రిగా పనిచేశారు.**

డాక్టర్ కె.ఎల్.రావు పదహారణాల ఆంధ్రుడు. ప్రపంచ ఖ్యాతిని ఆర్జించిన ప్రముఖ ఇంజనీరు. మన దేశానికి స్వాతంత్ర్యం లభించకముందు మన నేతలు పెద్ద పెద్ద డ్యామ్‌ల ఇతర నీటివనరుల నిర్మాణాలకు ఇతర దేశాలకు సంబంధించిన ప్రముఖ ఇంజనీర్లను సంప్రదించేవారు. అయితే ఆ వచ్చిన ఇంజనీర్లు ఇక్కడ రావుగారి పేరుప్రఖ్యాతులు, విని ఆయనను సంప్రదించేవారు. స్వాతంత్ర్యం అనంతరం ఆ ఇంజనీర్లు రావుగారిని తమ దేశాలకు ఆహ్వానించి, నదీ లోయ నిర్మాణాలకు సంబంధించిన సలహా తీసుకోవడం మామూలు విషయమైంది. అమెరికా, రష్యా, ఇంగ్లండు, ఫ్రాన్సు, అర్జెంటీనా, కెనడా, ఇటలీ, స్వీడన్, హాలండ్, చైనా, ఇరాన్, ఇజ్రాయిల్, కెన్యా, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ దేశాల్లో రావు పర్యటించి, ఆయా దేశాల అధినేతల అభ్యర్థనలపైన వారికి జల విద్యుత్ కేంద్రాలు, డామ్‌లు, ఇతర నిర్మాణాల డిజైన్‌లు తయారుచేసి ఇచ్చారు. ఆ నమూనాలనే ఈనాటికీ వారు ఉపయోగిస్తున్నారు. మహాత్మాగాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వంటి ప్రముఖులు ఎంతగానో అభిమానించిన కె.ఎల్.రావు ఒక తెలుగు వ్యక్తి కావటం మనకు గర్వకారణం రావులోని విశేష మేధాశక్తిని గుర్తించి నెహ్రూ ఆయనకు తన మంత్రి మండలిలో జల విద్యుత్ శాఖమంత్రిగా స్థానం కల్పించారు.

కానూరు లక్ష్మణరావు 1902 జూలై 14న విజయవాడ సమీపంలోని కంకిపాడులో జన్మించాడు. వారిది రైతు కుటుంబం. తండ్రి వ్యవసాయం చేస్తూ, కరణీకం చేసేవారు. రావు చిన్నతనం నుంచి